
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం । 27 । ఆగస్టు । 2023



సోమశిలలో 18.460 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిలలో 18.460 టీఎంసీలు ఉన్నాయి. పెన్నార్ డెల్టాకు 2,350, ఉత్తర కాలువకు 250, దక్షిణ కాలువకు 254 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.60,540
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,438
3శాతం జీఎస్టీతో	రూ.5,600
సవర (8గ్రా)	రూ.44,800

గరిష్టం/కనిష్టం
36.7 /28.4

వాతావరణం

వాతావరణంలో తేమ 49 శాతం ఉంది. జిల్లావ్యాప్తంగా ఆదివారం కొన్ని మండలాల్లో ఎండ వేడి అధికంగా ఉంటుందని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

రెండు యూనిట్లలో విద్యుదుత్పత్తి

ముత్తుకూరు: నేలటూరులోని శ్రీదామోదరం సంజీవయ్య ఏపీ జెన్‌కో ప్రాజెక్ట్‌లో రెండు యూనిట్ల నుంచి విద్యుదుత్పత్తి జరుగుతోంది. ఒకటో యూనిట్లో 430, రెండో యూనిట్లో 450 మెగావాట్ల చొప్పున విద్యుదుత్పత్తి చేస్తున్నారు. మూడో యూనిట్లో ఓవర్ ఆయిలింగ్ పనులు చేపడుతూ విద్యుదుత్పత్తిని నిలిపివేశారు.

సంగమేశ్వరుడికి వెండి ముఖవిలాసం బహూకరణ



ముఖవిలాసాన్ని తీసుకొస్తున్న ఆదాల వంశీకృష్ణారెడ్డి దంపతులు

సంగం: స్థానిక కామాక్షీదేవి సమేత సంగమేశ్వరాలయంలో కొలువైన సంగమేశ్వరుడికి సంగం బ్యారేజ్ కాంట్రాక్టర్ ఆదాల వంశీకృష్ణారెడ్డి దంపతులు రూ.6 లక్షల విలువైన ఐదున్నర కేజీల వెండి ముఖవిలాసాన్ని శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆదాల వంశీకృష్ణారెడ్డి దంపతులకు ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

46,031 మంది విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2022–2023 మూడో త్రైమాసికానికి (ఏప్రిల్, మే, జూన్) సంబంధించి జగనన్న విద్యాదీవెన నిధులను శనివారం విడుదల చేశారని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారిత అధికారి రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు జిల్లా నగరి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విద్యాదీవెన నిధులు విడుదల చేశారని చెప్పారు. జిల్లాకు చెందిన 46,031 మంది విద్యార్థులకు సంబంధించిన రూ.34.45 కోట్లను వారి తల్లుల ఖాతాల్లో జమచేశారని తెలిపారు.

29న జాబ్‌మేళా

నెల్లూరు(మినీబైపాస్): నగరంలోని ఆటోనగర్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కేవీ రామాంజనేయులు శనివారం తెలిపారు. మాండలోజ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీల్లోని ఉద్యోగాలకు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఎన్‌సీఎస్ పోర్టల్‌లో ముందుగా దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

వేగంగా స్పందన పరిష్కారం

నెల్లూరు నగర జనాభా బాగా పెరిగింది. అందుకనుగుణంగా నగరపాలక సంస్థ బాధ్యతలు అధికమయ్యాయి. నీటి సరఫరా, డ్రెయినేజీ, చెత్త సేకరణ, వీధి దీపాల సమస్యలను గుర్తించడం.. తక్షణమే పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా కమాండ్ కంట్రోల్ భవనాన్ని నిర్మించింది. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడనుంది.

- కమాండ్ కంట్రోల్ భవనం రెడీ
- రూ.6.65 కోట్లతో నిర్మాణం
- కార్పొరేషన్ పరిధిలో సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఇక్కడి నుంచే పర్యవేక్షణ
- వేగంగా స్పందించనున్న అధికారులు



కమాండ్ కంట్రోల్ భవనం

నెల్లూరు(బారకాసు): నెల్లూరు నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అనేక చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు సంబంధించి తాగునీరు, డ్రెయినేజీ, పరిసరాల పరిశుభ్రత, చెత్త సేకరణ, రోడ్ల నిర్మాణాలు, వీధిదీపాలు.. ఇలా అనేక వాటిల్లో సమస్యలకు తక్షణమే పరిష్కరించేందుకు కమాండ్ కంట్రోల్ భవనం అవసరమైంది.

ఇక్కడికి పంపి..

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో కమాండ్ కంట్రోల్ భవనాన్ని రూ.6.65 కోట్లతో నిర్మించారు. ఇందులో 23 కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. వీటికి అనుసంధానంగా హాల్లో పెద్ద స్క్రీన్ అమర్చారు. డివిజన్లలో నెలకొన్న సమస్యలను గుర్తించిన సంబంధిత సిబ్బంది వెంటనే సెల్‌ఫోన్‌లో వీడియోలు, ఫొటోలు తీసి కమాండ్ కంట్రోల్‌కు పంపిస్తారు. వాటిని కంప్యూటర్ ఆపరేటర్లు పెద్ద స్క్రీన్‌పై చూస్తారు. ఈ ప్రక్రియ 24/7 జరుగుతూనే ఉంటుంది. సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేస్తారు. వారు తగిన చర్యలు తీసుకుంటారు.

తక్షణమే స్పందిస్తారు

నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 54 డివిజన్లు ఉన్నాయి. ఎక్కడైనా డ్రెయినేజీ లీక్ లేదా నీటి సరఫరా ప్రధాన పైప్ పగిలిపోయి నీరు వృథా కావడం, ఇంకా చెత్త సేకరణ ప్రక్రియలో ఇబ్బందులు, వీధిదీపాలు వెలగకపోవడం తదితర సమస్యలను గుర్తించిన తక్షణమే పరిష్కరిస్తారు. సిబ్బంది చేసే పనులను కూడా కమాండ్‌కంట్రోల్ భవనం నుంచి అధికారులు తిలకిస్తూ అవసరమైన సూచనలు చేస్తారు. అంతేకాకుండా భారీ వర్షాల సమయంలో నగరంలో ఎక్కడైనా రహదారుల్లో నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే గుర్తించి పనులు చేపట్టేందుకు అవకాశం ఉంది.



లోపల ఏర్పాటు చేసిన కంప్యూటర్లు, భారీ తెర

నెల్లూరు నగరం

విస్తీర్ణం : 149.89 చదరపు కిలోమీటర్లు	డివిజన్లు : 54
సచివాలయాలు : 167	జనాభా : 8 లక్షలకు పైగా..
గృహాలు : 1,83,643	

భవన నిర్మాణం ఇలా..

కమాండ్ కంట్రోల్ భవనాన్ని జీ+3తో నిర్మించారు. 200 మందితో సమావేశం ఏర్పాటు చేసుకునేందుకు పెద్ద మీటింగ్ హాల్ ఉంది. ఉన్నతాధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లకు అధికారులు హాజరయ్యేందుకు ప్రత్యేకంగా మినీ మీటింగ్ హాల్ ఏర్పాటు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కూర్చొని మాట్లాడుకునేందుకు వీఐపీ లాంజ్‌ను నిర్మించారు.

ప్రారంభానికి సిద్ధం



కమాండ్ కంట్రోల్ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటిని గుర్తించి వెంటనే పరిష్కరిస్తాం. అత్యాధునిక టెక్నాలజీతో సమస్యలను గుర్తిస్తారు. సిబ్బంది చేస్తున్న పనులను పర్యవేక్షిస్తూ వారికి తగిన సూచనలు, సలహాలు కూడా అందించే అవకాశం ఉంది.

– వికాస్ మర్మత్, కమిషనర్, నగరపాలక సంస్థ, నెల్లూరు

సమగ్రంగా భూముల రీసర్వే

- జేసీ కూర్మనాథ్



విలేకరులతో మాట్లాడుతున్న జేసీ రోణంకి కూర్మనాథ్

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో రీసర్వే ప్రక్రియను సమగ్రంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని జేసీ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. శనివారం జేసీ తన ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు 118 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మరో 125 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. రీసర్వేకు సంబంధించి జిల్లాలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలకు ప్రత్యేక సూచనలు అందజేసినట్లు తెలిపారు. డివిజన్ స్థాయిలో రీసర్వేపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి రైతుల సందేహాలను నివృత్తి చేయాలని సూచించామని చెప్పారు. రెండో పంటకు సంబంధించి జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రావచ్చునని అంచనా వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో తొలివిడతగా సెప్టెంబర్ మొదటి వారంలో పది ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, జలదంకి, విడవలూరు, అల్లూరు, కొడవలూరుతో పాటు మరో నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో అసైన్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 3,500 ఎకరాలను 3,400 మందికి అందజేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.

ముగిసిన డీసీసీబీ సీఈఓల సదస్సు



డీసీసీబీ సదస్సులో పాల్గొన్న సీఈఓలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన 13 జిల్లాల డీసీసీబీల సీఈఓల సదస్సు శనివారంతో ముగిసింది. ఆప్కాబ్ ఎండీ శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో చివరిరోజు నిర్వహించిన సదస్సులో రాష్ట్రంలోని సహకార సంఘాలను లాభాల బాటలో నిలిపేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాల మంజూరుతో పాటు ఇతర వ్యాపారాల నిర్వహణపైన దృష్టి సారించేలా కార్యాచరణను రూపొందించారు. సొసైటీలను త్వరితగతిన పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ చేయడంతో పాటు అన్ని సొసైటీల్లో బంగారు ఆభరణాలపై విరివిగా రుణాలు అందజేయాలని నిర్ణయించారు. ఆప్కాబ్ సీజీఎంలు రాజయ్య, రామచంద్రయ్య, జీఎంలు కృష్ణారావు, వెంకటరత్నం, నెల్లూరు డీసీసీబీ సీఈఓ శంకర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో సూక్ష్మసేద్యం నిర్వీర్యం



డ్రిప్‌పైపుల మంజూరు పత్రాలను రైతులకు అందజేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి

పొదలకూరు : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సూక్ష్మసేద్యం నిర్వీర్యమైందని, డ్రిప్ పైపుల కంపెనీలకు వారు రూ.975 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లగా తాము చెల్లించి పథకాన్ని పునరుద్ధరించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని 57 మంది రైతులకు 69.58 ఎకరాలకు సంబంధించి రూ.36.10 లక్షల రాయితీతో ప్రభుత్వం డ్రిప్‌పైపులను మంజూరు చేసింది. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ప్రాంగణంలో రైతులకు డ్రిప్ మంజూరు పత్రాలను మంత్రి కాకాణి అందజేశారు. అనంతరం డ్రిప్ పైపుల లారీలకు పచ్చజెండా ఊపి పొలాల్లోకి పంపారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ వ్యవసాయ మంత్రిగా తన తొలిసంతకం సూక్ష్మసేద్యం పునరుద్ధరణపై పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. వ్యవసాయంపై మాట్లాడుతున్న కొందరు గత ప్రభుత్వంలోని డ్రిప్ ఇరిగేషన్ బకాయిలను వెల్లడిస్తే బాగుంటుందన్నారు. కోట్లాది రూపాయలు చెల్లించకుండా రైతులకు సూక్ష్మసేద్యం పైపులు అందకుండా చేశారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదాలో ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన సందర్భంగా పొదలకూరులో మెట్ట రైతుల కోసం ఉచిత బోర్ల పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ మేరకు మండలంలో ఇప్పటి వరకు వైఎస్సార్ జలకళ పథకం కింద 1,200 బోర్లను వేయించారని తెలిపారు. అవసరమైతే ఇంకా బోర్ల నిర్మాణం చేపడతామన్నారు. బోర్లకు మోటార్లను బిగించి రాయితీతో కూడిన డ్రిప్, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే 5 నుంచి 10 ఎకరాల లోపు రైతులకు 70 శాతం సూక్ష్మసేద్యం పరికరాలపై సబ్సిడీ ఉండేదన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలో కూడా 70 శాతం సబ్సిడీని అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందని, రైతుల శ్రేయస్సు కోసం ఎంతైనా ఖర్చుచేస్తామని తెలిపారు. తొలుత సూక్ష్మసేద్యానికి సంబంధించి ఏపీఎంఐ ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఏపీఎంఐ పీడీ బీ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానాధికారి సుబ్బారెడ్డి, ఏడీఏ శివనాయక్, హెచ్‌ఓ ఆనంద్, వైస్ ఎంపీపీలు వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, సోమా అరుణ, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, ఎంపీటీసీ జీ లక్ష్మీకల్యాణి, సచివాలయ మండల కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, కోనం బ్రహ్మయ్య, సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు వస్తున్నాయ్

- జిల్లాలో కొత్తగా 15 వేల మంది అర్హుల గుర్తింపు
- గ్రామాల్లో కొనసాగుతున్న పరిశీలన ప్రక్రియ
- వచ్చే నెల 1 నుంచి పింఛన్ నగదు పంపిణీ
- నాలుగేళ్లలో 1.69 లక్షల కొత్త పింఛన్లు మంజూరు
- ప్రతి నెలా 3.04 లక్షల మందికి రూ.86 కోట్ల పంపిణీ

నెల్లూరు(పొగతోట): వైఎస్సార్ పెన్షన్ కానుక కింద అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో కొత్త పింఛన్లు మంజూరు చేస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. పింఛన్ల కోసం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇంటి వద్దే వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ల మంజూరులో తీసుకొచ్చిన నూతన మార్పులతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా కొత్త పింఛన్లు పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగేళ్ల కాలంలో 1,54,042 మందికి కొత్త పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన మరో 15 వేల మందికి పింఛన్లు అందజేయనుంది. మొత్తంగా నాలుగేళ్ల కాలంలో 1.69 లక్షల కొత్త పింఛన్లు మంజూరు చేసింది. ప్రస్తుతం వైఎస్సార్ పెన్షన్ కానుక కింద జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా 3.04 లక్షల మంది లబ్ధిదారులకు రూ.86 కోట్లు పంపిణీ చేస్తున్నారు. వచ్చే నెల నుంచి పింఛన్ లబ్ధిదారుల సంఖ్య 3.19 లక్షలకు పెరగనుంది. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేపడుతోంది. గ్రామాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియను చేపడుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవినీతి అక్రమాలు, పక్షపాత ధోరణి, రాజకీయాలకు తావులేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హులైన లబ్ధిదారులు వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకుంటే కొత్త పింఛన్లు మంజూరు చేస్తోంది. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రతి నెలా 1న వలంటీర్ల ద్వారా పింఛన్ నగదు పంపిణీ చేస్తోంది.

టీడీపీ పాలనలో అవస్థలు

టీడీపీ పాలనలో పింఛన్ నగదు కోసం లబ్ధిదారులు పడిగాపులు కాసేవారు. కొత్త పింఛన్ల కోసం జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేది. జన్మభూమి కమిటీలు సంతకం పెట్టకపోతే కొత్త పింఛన్లు మంజూరు చేసే అవకాశం జిల్లా కలెక్టర్లకు కూడా ఉండేది కాదు. పింఛన్ నగదును సైతం ప్రతి నెలా 4, 5 తేదీల నుంచి పంపిణీ చేసేవారు. పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్దకు లబ్ధిదారులు వెళ్లి గంటల తరబడి వేచి ఉంటే నగదు అందజేసే వారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా 1 నుంచి ఇంటి వద్దే పింఛన్లు మంజూరు చేస్తున్నారు. లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడకు వలంటీర్లు చేరుకుని నగదును అందజేస్తున్నారు. లబ్ధిదారులు ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ నగదు అందజేయడం దేశంలోని ఏ రాష్ట్రాల్లో లేదు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే నూతన విధానం అమల్లో ఉంది. ప్రభుత్వ ఉద్యోగులు వేతనాలు అందుకుంటున్న విధంగా ప్రతి నెలా 1న వైఎస్సార్ పింఛన్ కానుకను లబ్ధిదారులు అందుకుంటున్నారు. 60 ఏళ్లు దాటిన అవ్వాతాతలు వలంటీర్ల ద్వారా కొత్త పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కొన్ని రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి నెలకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకు పింఛన్ల రూపంలో నగదు అందజేస్తున్నారు.

కొత్త పింఛన్ల పరిశీలన చేపడుతున్నాం

గ్రామాల్లో నూతన పింఛన్ల పరిశీలన ప్రక్రియ చేపడుతున్నాం. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే వివరాలను ప్రభుత్వానికి పంపిస్తాం. వచ్చే నెల 1న కొత్త పింఛన్ లబ్ధిదారులకు నగదు అందజేస్తాం. ప్రస్తుతం ప్రతి నెలా జిల్లాలోని 3.04 లక్షల మంది లబ్ధిదారులకు రూ.86 కోట్లను ప్రభుత్వం పింఛన్ల రూపంలో అందజేస్తోంది.

–సాంబశివారెడ్డి, పీడీ, డీఆర్డీఏ

ఏడీఎఫ్ ఏర్పాటు అభినందనీయం



మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

- రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఆత్మకూరు: ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించడం ప్రశంసనీయమని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విక్రమ్‌రెడ్డి ఉన్నత విద్యా వంతుడని, ఓపికగా ప్రజల సమస్యలను వినడంతో పాటు వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం, వాటిని అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయించడం ఇతరులకు ఆదర్శనీయమన్నారు. గతానికి భిన్నంగా ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటుండడంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ స్థానం నుంచి తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా విక్రమ్‌రెడ్డి, జిల్లా ఎంపీగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఆత్మకూరు నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించేందుకు రూ.42 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సమష్టిగా ఆత్మకూరు అభివృద్ధి

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా పనిచేసి ఉజ్వల భవిష్యత్ నిర్మించుకుందామన్నారు. మున్సిపల్ పరిధిలో 10వేలకు పైగా గృహాలు ఉండగా, 2036 వినతి పత్రాలు అందాయని తెలిపారు. వీటిలో ఇప్పటికే 575 సమస్యలను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించినట్లు తెలిపారు. సరైన అర్హతలేని కారణంగా 384 వినతులను తిరస్కరించినట్లు చెప్పారు. మిగిలిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వంలో విన్నవించిన మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి రూ.1.60 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల సమస్యల పరిష్కారానికి పట్టణంలోని తన కార్యాలయంలో ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. ఆత్మకూరుకు చెందిన శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఏడీఎఫ్ ద్వారా మున్సిపల్ పరిధిలో డిజిటల్ క్లాస్ రూముల ఏర్పాటు కోసం రూ.40 లక్షలు, ఇతర అభివృద్ధి పనులు కోసం రూ.60 లక్షలను కేటాయించారని కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ రూప్‌కుమార్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జీ వెంకట రమణమ్మ, వైస్‌చైర్మన్లు కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, కమిషనర్ బీ నాగేశ్వరరావు, నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎస్ గురుమోహన్, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల నాటికి టీడీపీ ఖాళీ



పార్టీలో చేరిన వారితో ఎంపీ ఆదాల, ఎమ్మెల్యే ప్రసన్న

- నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

ఇందుకూరుపేట: 2024 అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో టీడీపీ పూర్తిగా ఖాళీ కావడం ఖాయమని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పల్లిపాడులో సర్పంచ్ సుధాకర్, వార్డు సభ్యుడు వెంకటేశ్వర్లుతో పాటు 100 మంది నాయకులు, కార్యకర్తలు శనివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎంపీ ఆదాల, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో పల్లిపాడు గ్రామానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. స్వాతంత్ర పోరాట సమయంలో మహాత్మాగాంధీ పల్లిపాడులో పర్యటించి ఒక్కరోజు బస చేయడం గొప్పచరిత్ర అన్నారు. ఆ గుర్తింపునకు తగినట్లుగా గ్రామస్తులందరూ కలిసిమెలసి జీవనం సాగించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల్లో పేదల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా వాటిని గడప గడపకు చేర్చడం ఒక చరిత్ర అన్నారు. దేశంలో భారీ ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల వారు పోటీ పడి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా అందరు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కులమత, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పల్లిపాడు సర్పంచ్ టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరడం సంతోషకరమన్నారు. విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, పార్టీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ఎన్‌డీసీఎం డైరెక్టర్ గునపాటి సురేష్‌రెడ్డి, బట్టేపాటి నరేంద్రరెడ్డి, జయరామయ్య, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి


చేజర్ల: మండలంలోని తిరుపతినాయుడుపల్లికి చెందిన రవిసుధ (47) శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. రవిసుధకు కొన్నేళ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. మనస్పర్థలతో 8 ఏళ్ల క్రితం భార్య విడిపోయింది. ఇటీవల కోర్టు ద్వారా విడాకులు సైతం తీసుకుంది. రవిసుధ గ్రామానికి చెందిన మరో మహిళతో కొన్నేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. శనివారం నిమ్మతోటలో వారి మధ్యన గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో రవిసుధ అటవీప్రాంతంలో చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. కాగా మృతుడి చొక్కాపై రక్తపు మరకలు ఉండడం, పాదాలు నేలకు ఆని ఉండడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంగం సీఐ రవినాయక్, చేజర్ల ఎస్సై మరిడినాయుడు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రవిసుధ మృతదేహం

పొదలకూరు
నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.55
సన్నవి	: రూ.40
పండ్లు	: రూ.10



నెల్లూరు
పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 138
లేయర్ (లైవ్)	: 105
బ్రాయిలర్ చికెన్	: 240
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 264
లేయర్ చికెన్	: 178

వివాహ వేడుకకు వెళ్తుండగా..

- లారీ, కారు ఢీ- మహిళ దుర్మరణం
- నలుగురికి గాయాలు

మేదరమెట్ల: వివాహ వేడుకకు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రమైన కొరిశపాడు వద్ద జాతీయ రహదారిపై శనివారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..నెల్లూరు ఏసీనగర్ రామమందిరం సమీపంలో నివాసం ఉంటున్న కొందరు శనివారం చిలకలూరిపేటలో జరుగుతున్న వివాహ వేడుకకు కారులో బయలుదేరారు. కొరిశపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపానికి చేరుకోగానే చెన్నై నుంచి జార్ఖండ్‌కు వెళ్తున్న లారీని డ్రైవర్ మూత్ర విసర్జనకు వెళ్లేందుకు ఒక్కసారిగా ఎడమ పక్కకు తిప్పడంతో కారు అదుపుతప్పి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులోని మల్లీశ్వరి శ్రీనివాసులు (40) దుర్మరణం చెందారు. డ్రైవర్ ఆనందకుమార్, సుధా, మహేష్, కిరణ్‌కు రక్తగాయాలవగా అద్దంకి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మల్లీశ్వరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకికి తరలించారు. ఘటనా స్థలాన్ని అద్దంకి రూరల్ సీఐ ఉమేష్, మేదరమెట్ల ఎస్సై నాగశివారెడ్డి పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సైలు



మల్లీశ్వరి మృతదేహం

వీఆర్వోలపై కలెక్టర్ ఆగ్రహం

నెల్లూరు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు వీఆర్వోలపై కలెక్టర్ హరినారాయణన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను శనివారం ఆదేశించారు. వివరాలు..నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల వీఆర్వో రవిశేఖర్, ములుమూడి ఇన్‌చార్జి వీఆర్వో హరిబాబు జగనన్నకు చెబుదాంకు సంబంధించి ఈకేవైసీ చేయడంలో నిర్ల క్ష్యం వహించడంతో ఇన్‌చార్జి ఈటీపీఆర్డీ శివకుమార్ జెడ్పీ సీఈఓకు ఫిర్యాదు చేశారు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న కలెక్టర్ ఇద్దరు వీఆర్వోలపై విచారణ జరి పి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సండే క్లాసిఫైడ్స్ | సాక్షి

SHOWROOM RENT కు కావలెను
గృహోపకరణాలు మరియు మొబైల్స్ కొరకు షోరూమ్ బాడుగకు కావలెను.
షోరూమ్ 1500 Sq.ft నుండి 3000 Sq.ft వరకు ముఖ్యమైన సెంటర్‌లలో ఈ క్రింద తెలిపిన టౌన్‌లకు తక్షణమే కావలెను.
- గూడూరు
- వెంకటగిరి
- నాయుడు పేట
- బుచ్చిరెడ్డి పాళెం
- సూళ్ళూరుపేట

షోరూం ఫోటో వెలుపల మరియు లోపల కనిపించే విధంగా తీసి ఈ క్రింది WhatsApp నంబర్లకు పంపగలరు.
98667 22571
92487 49010

AUTO MOBILES

VEHICLE FOR SALE

▪2015 మోడల్ స్విఫ్ట్ కారు బ్రిడ్జి స్టోన్ కొత్త టైర్లు. 4 లక్షల ఇన్సూరెన్స్ గల మంచి రన్నింగ్ కండీషన్‌లో అమ్మబడును. ధర: 4,88,000. సెల్: 73829 79709, 98481 70539. [NA-11509]

EDUCATION

▪డైరెక్ట్ 10th. ఒకే సం॥లో ఇంటర్ పాస్. B.A, B.Com, BBA, M.A, M.Com, MSW, B.Li.Sc, M.Li.Sc. Last Date: 30-8-23. అడ్మిషన్లు జరుగుచున్నవి. శ్రీనివాస స్టడీ సెంటర్, నెల్లూరు. 8985314381. [NA-11294]

HOME TUTION

▪I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్దే / మావద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమి. 99635 18004. [NA-22419]

PARAMEDICAL

▪ప్రభుత్వ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు DMLT, Ophthalmic, Radiographic, Medical Imaging, Anesthesia, Cardiology, OT Technician, Dialysis, Optometry ECG, Cathlab, Health Assistant, విద్యార్హత : ఇంటర్ ఎనీ గ్రూప్ స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు. పరమేశ్వరి కాలేజీ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్, ఒంగోలు. ✆ 72075 55666, 96408 24225 [OA-95]

REAL ESTATE

▪సింహపురిలో భవిష్యత్తు స్థిర ఆస్తి. అనుకూలమైన అం॥ 45,000/-. ఇల్లు : 35 లక్షలు, అపార్ట్‌మెంట్లు : 35 లక్షలు. విల్లా: కోటి రూపాయలు. బాలు : 70223 83029. [NA-11508]

▪గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, Ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ప్లాట్స్ పొలాలు అ/కొ. ✆8639001165, 9849473838 [G-7303]

FLAT FOR SALE

▪Newly Constructed 2BHK Flats Sale ISKON City Nellore Loan Facility, Ready to Move Owners. Ph : 8142961601. [WB-22270]

▪RTC వెనుక, అరవిందనగర్‌లో Spring nest అపార్ట్‌మెంట్‌లో 3 Bed room Flats (1650 sqft) అన్ని వసతులతో అమ్మ కానికి కలవు. 90250 85283, 96770 10777. [NA-11504]

▪నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789, 9986008989. [NA-22422]

▪నెల్లూరు సిటీ, కలెక్టర్ బంగ్లా దగ్గర బషీర్ నగర్‌లోని లేక్వ్యూ అపార్ట్‌మెంట్‌లోని తూర్పు ఫేస్‌లో 2 ఫ్లాట్స్ ఒక్కొక్క ఫ్లాట్ 923 చ.అ.లు పడమర ఫేస్ 1 ఫ్లాట్ 1012 చ.అ. కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ అన్ని వసతులతో 3 ఫ్లాట్స్ అమ్మకం. సెల్ : 94408 78847, 98492 68076. [NA-67]

HOUSE FOR SALE

▪నెల్లూరు B.V.నగర్, NGO కాలనీ 2వ వీధి, విశ్వసాయి కాలేజ్ దగ్గర 33 1/2 అం ॥ (నార్త్ ఫేస్) డబుల్ బెడ్‌రూం ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 9052177700, 9849269185. [NA-5827]

▪హరనాథపురంలోని సిల్వర్‌ఓక్స్ స్కూల్ దగ్గర గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 99890 60890, 76608 34505. [NA-7076]

▪నెల్లూరు నుండి 8km దూరంలో మైపాడు రోడ్డుకు ఇండిపెండెంట్ 1BHK 29,90,000 రేటుకు, ఇండిపెండెంట్ 2BHK 34,90,000కు అమ్మబడును. సెల్: 63004 37419. [NA-22459]

▪కోటమిట్ట మహాలక్ష్మి గుడి దగ్గర, విఘ్నేశ్వర పురంలో తూర్పు వాకిలి కలిగిన 15 అంకణముల ఇల్లు అమ్మబడును. ఫోన్ : 89855 83309, 720 721 5555. [C-777017]

▪ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. నెల్లూరు భక్తవత్సల నగర్ మెయిన్ రోడ్డు నుంచి 5 ప్లాటు 33 అంకణాలు, ఉత్తరం ఫేసింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 పోర్షన్లు ఇల్లు.1.00 కోట్లు. SBI లో లోన్ ఉన్నది. సెల్: 94402 76188. [NA-22466]

▪వెంకట్రామపురం, మహాలక్ష్మమ్మ చెట్టు వీధి, ఇంటి నెం: 15/854, 25.20 అం॥ స్థలంతో పాటు ఇల్లు అమ్మబడును. విజయమహల్ గేట్ దగ్గర, 2వ అడ్డ రోడ్డు. నెల్లూరు. వివరాలకు సంప్ర: 82970 55794, 80082 03600. [NA-22467]

LEASE/ RENT

▪12000Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 9848112379. [T-2031]

LAND FOR SALE

▪120 Acres Converted Land for Sale @ Rachapalam Village, Near Naidupet, Nellore District. 2km from NH-16 Chenni High way for Industrial or other Multi Purpose Use. Ph : 98481 10543, 88855 66086. [V-2083]

▪నెల్లూరు జిల్లా అల్లూరుకి 18.మీ. దూరంలో గోగనపల్లి రోడ్డు దగ్గర రోడ్ ఫేసింగ్ 10 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. ఎకరా రూ॥ 25 లక్షలు. సంప్ర: 9704235935. [N-1231880]

▪ధనలక్ష్మీపురం కాకుపల్లి సెంటర్ నుండి 2 km దూరంలో 25 సెంట్లు భూమి అమ్మబడును. (With Farm House) వివరాలకు సంప్రదించండి. : 70362 31356. [NA-22460]

▪పొలం అమ్మబడును. నెల్లూరు జిల్లా, లింగసముద్రం మండలంలోని పూర్తి నీటి వసతితో రాళ్ళపాడు ప్రాజెక్ట్ వద్దగల 20 ఎకరాల పొలం అమ్మబడును. ధర. ఎకరం 6 లక్షలు ✆ 91609 61335 [O-191592]

PLOT FOR SALE

▪Open Plots for Sale Mayuri Estates AP GENCO Ankanam 13000 AAA Ph: 9866160867 [HA-4871]

▪నేషనల్ హైవేలో మాగుంట ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో (పాత బాలాజి స్టీల్స్) 100 అం॥ల స్థలం మొత్తంగా లేదా 50 అం॥లుగా కూడా అమ్మబడును. సంప్ర: 9177751401, 9866243200. [NA-223]

▪నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు దగ్గర వుట్టా వీధిలో పడమర ఫేస్ గల 9 అం॥ల స్థలం అమ్మబడును. 1 అం॥ రేటు : 4,90,000/-. వివరాలకు సంప్రదించండి: 81259 58159. [NA-22418]

▪నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్‌పేట, కోదండరామపురం మహాలక్ష్మి గుడి వీధిలో 20 అం॥లు, ధనలక్ష్మీపురం రాజరాజేశ్వరి నగర్ లేఅవుట్ నందు 20 అం॥ల ప్లాటు అమ్మబడును. 91774 79509. [NA-22407]

▪సూళ్ళూరుపేట అపాచీ దగ్గర NH-5 ఫేసింగ్ 150 అంకణాల కమర్షియల్ స్థలం కలదు. అంకణం ధర: 2,00,000/-. వివరాలకు సంప్రదించండి: 96409 31913. [NA-10910]

▪జొన్నవాడ రోడ్డు బొల్లినేని హౌసింగ్ ప్రాజెక్టు సమీపంలోని ప్లానెట్ - 9 లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. అంకణం ధర : 90,000/-. వివరాలకు సంప్రదించండి. : 96409 31913. [NA-10911]

▪230 అం॥ల ఉత్తరం ఫేస్ కమర్షియల్ & రెసిడెన్షియల్ స్థలం నార్త్‌రాజుపాళెం గ్రామంలో హయగ్రీవ EM స్కూల్ ప్రక్కన అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 73307 27007. [NA-10512]

▪నెల్లూరు వెంకటముగుంట కృష్ణవేణి లేఅవుట్‌లో ప్లాట్ నెం: 445 తూర్పు ఫేస్ గల 33 1/2 అం॥ల స్థలం అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 63059 90055. [NA-22463]

▪బుచ్చిలో శ్రీనివాస గార్డెన్స్ నందుReady గా ఇల్లు కట్టుకోవడానికి 25 అం.లు గల ఈస్ట్ ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్స్,Tap కనెక్షన్ కలదు. 9848580209. [T-1922]

▪కల్లూరుపల్లి వెంగమాంబ లేఅవుట్ 62.5 అంకణములు తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మబడును. అంకణము - 60,000/-. సంప్ర: 9441845596. [C-777191]

▪మూలాపేట శివగిరి కాలనీ 8వ అడ్డరోడ్డులో తూర్పు ఫేసింగ్ 33.33 అంకణముల (నెలకు 20,000 బాడుగవచ్చు) స్థలం అమ్మబడును. ఫోన్ : 89855 83309, 720 721 5555. [C-777016]

▪కాకుపల్లిసింధుతపోవన్‌లో ప్లాట్ నెం.3, ధనలక్ష్మీపురం AVరెడ్డి లేఔట్‌లో300అం॥లు,గొలగమూడి రోడ్డులో సత్యంజీ లేఅవుట్‌లో ప్లాట్ నెం.50, వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజీ ఎదురు లేఅవుట్‌లో 4 ప్లాట్లు అమ్మకం. 98664 10052. [N-1205752]



▪నెల్లూరు ముత్తుకూరు రోడ్ పార్థసారథి నగర్‌లో గీతాంజలి కాలేజ్ (సిల్వర్‌ఓక్స్ స్కూల్) తూర్పు గోడ ప్రక్కన 30 అ॥ రోడ్‌లో 33 1/3 అం॥ . ప్లాట్ నెం: 355 (పడమర ఫేస్) అమ్మబడును. అంకణం: 2లక్షల 50వేలు. సెల్: 99125 55775. [NA-2537]

SALE / RENT

▪నెల్లూరు, నగర నడిబొడ్డున, VRC దగ్గర 16000 చ॥అ॥, G+3 ఫ్లోర్ల కమర్షియల్ బిల్డింగ్, విశాలమైన కార్ పార్కింగ్‌తో సేల్ / రెంట్‌కి ఇవ్వబడును. సంప్ర: 98499 98265. [NA-10503]

RE-WANTED

▪నెల్లూరు లక్ష్మీపురం, నవాబుపేట పరిసర ప్రాంతంలో ప్రముఖ విద్యా సంస్థ కొరకు అన్ని వసతులు గల 10 నుండి 15 వేల sq.ft భవనం అద్దెకు కావలెను. 91777 73970. [NA-5838]

TO-LET

▪Commercial Space Available at Stonehousepet for Offices, Colleges etc. 3 Floors. Each Floor 200 Sft. Further Details Contact: 92487 88898. [NA-22424]

▪For Rent: West facing 3 Bhk house with Car Parking near D-Mart, Nellore. Rent: 18000/- 9885000999 [G-7580]

▪2BHK Apartment for Rent in Tekkemitta Raghava Apartment with Modern Amenities no Car Parking contact: 9701234748. [WB-22929]

▪మినీ బైపాస్ సమీపము మాగుంట లేఔట్‌లో రైన్‌బో స్కూలు విన్‌ల్ హాస్పిటల్ దగ్గర ఇల్లు అద్దెకు కలదు. ఆఫీసులకు, పోర్షు వారికి అనుకూలం, సంప్ర: 8309904692. [C-777011]

▪నెల్లూరు RTC వెనుక, శోదన్‌నగర్‌లో 2nd Floor, 2 BHK House ఆఫీస్ / రెసిడెన్స్‌కు & గ్రౌండ్ ఫ్లోర్‌లోని 2 రూమ్స్ గోడౌన్‌కు అద్దెకు కలదు. 9347338769. [T-1859]

▪నెల్లూరు విజయమహల్ గేట్ దగ్గర శ్రీనివాస అగ్రహారంలో దీప్తి టవర్స్ అపార్టుమెంట్ 2nd ఫ్లోర్, 2 బెడ్ రూం హౌస్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9963014114. [C-777007]

SERVICES

▪బబ్లీస్ బ్యూటీపార్లర్, Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5216]

▪కోవూరు షిరిడి సాయి లేఅవుట్ నందు చెట్లు క్లీనింగ్, రోడ్లు, కరెంటు, వాటర్ పైపులైన్ డెవలప్‌మెంట్ కొరకు ప్లాట్లు గలవారు సంప్రదించండి: సెల్: 9700624199. [N-1231126]

▪నెల్లూరులోని PROBUS Insurance Brokers Pvt Ltd (Life, Health, Motor and Non-motor) నందు ఏజెంట్స్ కావలెను. నెలకు 50వేల పైన సంపాదించుకునేఅవకాశం. అన్ని కంపెనీల, అన్ని రకాలఇన్సూరెన్స్‌లుచేయబడును.86862 16296. [N-1205884]

▪సాయినాథ్ రెడీమేడ్‌గార్మెంట్స్, సండే మార్కెట్, నెల్లూరు: మా వద్ద మీ చిన్నారులకు కావలసిన అన్ని రకముల రెడీమేడ్స్ మరియు నైటీలు, నైట్ డ్రస్సులు ఏది కొన్నా సగం ధరకే. ఈ రోజు నుండి కొద్ది రోజులు మాత్రమే. సంప్ర: 94409 76087. [NA-234]

ASTROLOGY

▪శ్రీ పాద జ్యోతిషాలయం : ఉద్యోగం, వ్యాపారం, వివాహం, సంతానం, విదేశీ యానం ఆర్థిక సమస్యలకు పరిష్కారం, జాతక పొంతనలు వివాహ ముహూర్తములకై సంప్ర: 90597 88345. [N-1231130]

BUSINESS OFFER

▪స్త్రీ/పు రూ. 25000/- తో పార్ట్ / ఫుల్ టైం పనిచేస్తూ, ప్రతి నెల / వారం, మీకు సరిపడా ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ఫోన్ : 7416064527, 7416087357. [HA-189389]

▪Prabhakar Reddy మ్యాట్రిమోని & రియల్ ఎస్టేట్ Hyd. హెడ్ ఆఫీస్‌గా నిర్వహించు వారికి Franchise కొరకు నెల్లూరు,ఒంగోలు, విశాఖపట్నం వ్యక్తులు సంప్రదించగలరు. ఫోన్ : 9391198832. [H-189245]

HEALTH CARE

▪బీ.పి., షుగర్, థైరాయిడ్, బ్యాక్‌పెయిన్, పెరాలసిస్ వంటి అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని అత్యుత్తమ వైద్యం. సుజోక్ థెరపి అందుబాటులో. 73372 82400. [NA-235]

NURSERY

▪మా వద్ద మేలుజాతికి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, జామ, మామిడి, కొబ్బరి, నిమ్మ మొక్కలు లభించును. సంప్ర. ✆ 96188 93279, 9398 72 72 92. [B-190740]

OLDAGE HOME

▪శ్రీ సాయి వృద్ధాశ్రమం, వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు, పక్షవాతం, మానసిక వికలాంగులకు ఎటువంటి వారికైనా డాక్టర్లచే పూర్తి సేవలు చేయబడును. 77803 60479, 86862 04499. [N-1205861]

RHEUMATOLOGY

▪డా.పి.దామోదరం, MD,DM (NIMS) రుమటాలజిస్ట్ - కీళ్ళవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజి సెంటర్, Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-1835]

TOURS & TRAVELS

▪కార్తీకపౌర్ణమి సందర్భంగా కాశీయాత్ర 22-11-2023, ద॥పూరి, కోణార్క్, భువనేశ్వర్, సాక్షి గోపాల్,అలహాబాద్, సీతామఢి, 9రోజులు టీ॥ ఒక్కింటికి 10500. STట్రావెల్స్. 9885853240 [G-7556]

WANTED

▪Wanted Primary Incharge Experienced & Qualified. Salary Negotiable. Further Details Contact: NLF School, Kovur. Cell: 9177406789. [N-1231128]

▪Wanted B.Tech, MBA, MCA Graduates with good Communication Skills. Salary : 15,000/-. Further Details Contact : 84998 16075, 99664 51182. [NA-5841]

▪Wanted Teachers to teach High School maths and English, salary (20,000 to 35,000). office staff also required. Contact: 8985583309 or send resume through what's app. [C-777018]

▪Wanted Teachers to teach 1st - VI th Class All Subjects. Sal: Rs.10,000-15,000/- VII th - X th Class Biology. Sal: Rs.4,000/- per Hour & Also P.E.T, Sal: Rs.15,000/- Contact Immediately. Ph: 9440266743. [NA-2536]

▪Vacancies at Naj Jewellery Pvt Ltd, A unit of New Andhra Jewellery, Require M/F for Showroom Sales Executive, Junior Accountant, Computer operator, Digital marketing & Cashier. Salary (All Category 20-30k including incentive), Senior Accountant Salary (30k to 50k) & house keeping based on performance, PF & ESI Apply, Walk-In-Interview at 11 Am to 1 PM on 29th Aug (Tue). Cont 8885091323. [NA-4007]

▪ఇంటిపని, వంట పని చేస్తూ, ఒక పాపని చూసుకోవడానికి ఏ బాదరబందీ లేని ఆడ మనిషి కావలెను. సెల్ : 99852 64803. [NA-5837]

▪ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కం॥లి॥ నెల్లూరు పార్ట్ టైం బిజినెస్ అవకాశం. ప్రమోషన్స్, జీతం, ఇన్సెంటివ్స్, గిఫ్ట్స్, ఫారిన్ ట్రిప్స్ కలవు. సీనియర్ మేనేజర్ : 91216 80634. [N-1189136]

▪ప్రముఖ కోఆపరేటివ్ బ్యాంకు నెల్లూరు బ్రాంచి నందు పని చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th ఆపైన, వివరాలకు సంప్ర: 99126 70119. [N-1231885]

▪నెల్లూరు, అర్చన థియేటర్ ఎదురుగా గల గాయత్రి హోండా షోరూం నందు పని చేయుటకు 25 సం॥లోపు గల యువకులు కావలెను. సెల్: 95814 00025/30. [N-1231132]

▪నిత్యావసర వస్తువులు, పూజ సామగ్రి Door to Door Sales చేయుటకు స్త్రీ/పు Team Leaders మరియు ఇంటిలో ఉంటూ ప్యాకింగ్ చేయుటకు ప్యాకర్స్ కావలెను. 82977 51599. [N-755308]

▪మా ఫర్నిచర్ షోరూంలో పని చేయుటకు సేల్స్‌మెన్ (Male) కావలెను. ఆకర్షణీయ జీతం + ఇన్సెంటివ్స్. సంప్ర: సింహపురి ఫర్నిచర్స్, సిరి మల్టీప్లెక్స్ దగ్గర, నెల్లూరు. 89394 69894. [NA-242]

▪ఆటోనగర్‌లోని మా కంపెనీ నందు పని చేయుటకు Tally, Excel నందు 2 సం॥ల అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరాలకు సంప్ర: 98490 48087. [NA-243]

▪శ్రీ వినాయక లాడ్జి A/c పప్పులవీధి స్టోన్ హౌస్‌పేట, నెల్లూరు-2 నందు పని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. జీతం: 10,000/-. వయస్సు : 45 సం॥ లోపు. 96520 10000. [NA-22465]

▪ఫోటో స్టూడియోలో పని చేయుటకు ఫోటోషాప్‌లో అనుభవమున్న డిజైనర్‌లు కావలెను. నెల్లూరు. వివరాలకు సంప్రదించండి. సెల్ : 93476 37765, 80744 02572. [NA-68]

▪సంస్థలో పని చేయుటకు ఫుల్ టైం (9.45 to 8pm). జీతం: 10-11 వేలు, పార్ట్ టైం: 5-6వేలు. వయస్సు: 35 సం॥ లోపు. Qlf: 10th & Above. Contact : 93467 08090. [NA-22469]

▪ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో పని చేయుటకు టీమ్ లీడర్స్ కావలెను. Male / Female. Qlf : Any Degree. వివరాలకు సంప్రదించండి. సెల్: 90141 43132. [NA-1643]

▪ఫెయిత్ డా॥ ప్రవళిక, BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. రాజరాజేశ్వరి గుడి వెనుక, పోస్టల్ కాలనీ, 8వ వీధి, నెల్లూరు. ఫోన్: 9246465433. [NA-22439]

▪సిగ్మ జిరాక్స్ & ఆన్‌లైన్ సర్వీస్ నందు పని చేయుటకు కంప్యూటర్ అనుభవం కలిగిన యువకులు కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99631 78776, 91607 11786. [NA-5836]

▪KTM బైక్ షోరూం నందు పని చేయుటకు సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. బయోడేటాతో సంప్రదించండి. HDFC బ్యాంక్ ఎదురుగా, వేదాయపాళెం, నెల్లూరు. [NA-1640]

▪నెల్లూరు సిటీలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు 40 సం॥ లోపు (జంట్స్) స్టాఫ్ అసిస్టెంట్స్ 10 మంది కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్ : 94942 88807. [NA-22455]

▪శ్రీ మహాదేవ్ మెడికల్ స్టోర్స్ రామలింగాపురం మెయిన్‌రోడ్డు, నెల్లూరు నందు పని చేయుటకు సేల్స్ మెన్స్/ గర్ల్స్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 75698 97700. [NA-22456]

▪ఒంగోలులో పనిచేయుటకు సేల్స్ మార్కెటింగ్ సిబ్బంది M/F వెంటనే కావలెను. Q: 7th to డిగ్రీ. జీతం : Rs: 15000/- ఆపైన సంప్ర॥ ✆ 95506 63111, 90149 27701 [O-191595]

▪ప్రముఖ కంపెనీ యొక్క రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. ఫోన్: 84658 43194 [G-897]

▪కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999 [HA-543]

▪హరేకృష్ణ హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/కావలెను. ఫ్రీ వసతి+భోజనం.జీ:18K. హైదరాబాద్ ఫోన్: 9640258899, విజయవాడ:9640648899 [H-189325]

▪షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391036931, 9246585901 [HA-12052]

▪రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16వేలు, ఫోన్ : 9618802390, 9912611122 [H-788525]

▪నెల్లూరు టౌన్‌పరిధిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీ:15,000 (PF&ESI తో కలిపి) వ:45 సం. లోపు, విద్యార్హత:10th/ ఇంటర్ మరియు సెక్యూరిటీ అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 7680848899. [T-4543]

▪ఆక్వా రంగంలో ప్రసిద్ధి గాంచిన ట్రై మాని ఫాక్చరింగ్ కంపెనీ కొరకు జిల్లాల వారిగా డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. BRK ఇండస్ట్రీస్. సెల్: 91733 97339 / 94939 96939. brkindustries21@gmail.com [P-1167363]

▪Sai Marine Exports Pvt Ltd నెల్లూరు విడవలూరు (మం) ముదివర్తి నందు పని చేయుటకు Accounts Staff, Male/Female, Freshers / Experienced కావలెను. Qual: B.Com, MBA. విడవలూరు మండలం వారికే ప్రాధాన్యత. మీ బయోడేటాను ఈ క్రింది Mail ID కి పంపగలరు. Saimarinemudhivarthi@gmail.com [NA-22462]